క్లుప్తంగా

శానిటేషన్ కిట్లు పంపిణీ

కపిలేశ్వరపురం: మండలంలోని అంగర పంచాయతీ ఆధ్వర్యంలో 15 మంది పారిశుధ్య కార్మికులకు సోమవారం శానిటేషన్ కిట్లను పంపిణీ చేశారు. ఒక్కో కార్మికుడికి రూ.3 వేలు విలువ చేసే యూనిఫాం, చెప్పులు, సబ్బులు, నూనెలను అందించారు. సర్పంచ్ వాసా కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామ పారిశుధ్య పరిరక్షణలో కార్మికుల కృషి ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ యర్రా వీరన్నబాబు, వార్డు సభ్యులు బత్తిన శ్రీను, కొలువుల మల్లిఖార్జునుడు, సూరంపూడి సూర్యనారాయణ, తోరాటి వెంకటలక్ష్మి, వాసానాగమణి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుస్తులు, పిండి వంటల పంపిణీ

కాజులూరు: సంక్రాంతి పండగ పురస్కరించుకుని అయితపూడిలో కొల్లు వెంకన్న ఫౌండేషన్ సభ్యులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో పేదలకు దుస్తులు, పిండి వంటలు పంపిణీ చేశారు. కొల్లు వెంకన్న ఫౌండేషన్ చైర్మన్ కొల్లు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలోని గత 28 ఏళ్లుగా ఏటా పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు వరలక్ష్మి, శృతి, రవితేజ, చైతన్యకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెరుగు నివేదన సేవను ప్రారంభించిన మంత్రి వేణు



భీమేశ్వరస్వామికి పెరుగు నివేదిస్తున్న మంత్రి చెల్లుబోయిన వేణు

రామచంద్రపురం రూరల్: ద్రాక్షారామ భీమేశ్వర స్వామివారికి పెరుగు నివేదన సేవా కార్యక్రమాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ, సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ప్రారంభించారు. తొలుత స్వామివారికి అభిషేకాన్ని, అమ్మవారికి కుంకుమార్చన చేశారు. వేద మంత్రోచ్చరణ, మంగళవాయిద్యాల నడుమ రుత్వికులు, అర్చకులు పండితుల సమక్షంలో స్వామివారికి పెరుగు నివేదన సేవా కార్యక్రమాన్ని మంత్రి వేణు ప్రారంభించారు. ఆలయ ఈఓ సీత్యనారాయణ మూర్తి (తారకేశ్వరరావు). ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

భీమేశ్వరాయలంలో గోపూజ

రామచంద్రపురం రూరల్: కనుమ పండుగ పురస్కరించుకుని ద్రాక్షారామ మాణిక్యాంబా సమేత భీమేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఆలయ ఈఓ పీటీవీవీ సత్యనారాయణమూర్తి(తారకేశ్వరరావు) ఆధ్వర్యంలో గోపూజ నిర్వహించారు. సకల జనులు సుభిక్షంగా ఉండాలని కనుమ పండుగ రోజున గోపూజ చేయడం ఆనవాయితీగా వస్తుందని ఈఓ తారకేశ్వరరావు అన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి వేణు

కె.గంగవరం: ఏపీ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్‌ను శనివారం రాష్ట్ర బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి చెల్లుబోయిన వేణు మాట్లాడుతూ ఏపీఎస్‌సీడబ్ల్యూఏ రూపొందించిన నూతన క్యాలెండర్ డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ భావజాలానికి నిదర్శనమన్నారు. అనంతరం సంక్షేమ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శులు నాగబత్తుల శ్రీను, జిల్లెల్ల ప్రేమ్‌కుమార్‌లు రామచంద్రపురం, కె.గంగవరం మండలాల్లో కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి బుద్ధ విహార్ నిర్మాణానికి సహకరించాలని కోరారు. మండల గౌరవ సలహాదారులు శాంసన్, అధ్యక్షుడు రవి, నాయకులు కె.సూరిబాబు, సురేష్, గంగరాజు, రవికుమార్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

రామచంద్రపురం రూరల్: ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ద్రాక్షారామ మహిళా ఏఎస్ఐ ఎస్.దుర్గాభాయి సోమవారం విలేకరులకు తెలిపారు. ఆమె చెప్పిన వివరాల ప్రకారం వేగాయమ్మపేటకు చెందిన బొమ్మ సునీల్‌కుమార్(35) తన చిన్న కుమారుడు మృతి చెందడం, ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో గత నెల 21న పంట పొలంలో కలుపు నివారించే మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. బాధితుడిని రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్‌కు పంపించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతుడి తండ్రి సింహాద్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

బాస్కెట్‌బాల్ పోటీలు ప్రారంభం

రామచంద్రపురం: కృత్తివెంటి పేర్రాజుపంతులు క్రీడా ప్రాంగణంలో జరిగే రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు సోమవారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలను మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి ప్రారంభించారు. 5 టు 5 కేటగిరిలో జిల్లా స్థాయి పోటీలు, 3 టు 3 కేటగిరిలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించనున్నట్టు అసోసియేషన్ కార్యదర్శి గన్నమణి చక్రవర్తి చెప్పారు. ప్రారంభోత్సవంలో పారిశ్రామికవేత్త అడ్డూరి జగన్నాథవర్మ, ప్రముఖ వైద్యులు రామారావు పాల్గొన్నారు.



జగన్నాయకులపాలెంలో ప్రభలను ఊరేగిస్తున్న అనిశెట్టి వంశీకులు



మెర్నిపాడులో ముత్యాలమ్మను దర్శించుకుంటున్న సత్యనారాయణ



పసలపూడిలో కొత్త అమ్మోరును సాగనంపుతున్న భక్తులు

కన్నుల పండువగా జాతరలు, తీర్థాలు

- భక్తిశ్రద్ధలతో గ్రామ దేవతలకు పూజలు
- మొక్కుబడులు చెల్లించుకున్న భక్తులు

మండపేట: సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామదేవతల జాతరలు, తీర్థాలు కన్నుల పండువగా జరిగాయి. ఎక్కడెక్కడి నుంచో గ్రామాలకు వచ్చినవారు భక్తిశ్రద్ధలతో తమ గ్రామదేవతలను పూజించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. మండపేట పట్టణంలో వేంచేసియున్న పేరంటాళ్లమ్మ అమ్మవారి తీర్థమహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. కనుమ పండగ సందర్భంగా గ్రామ దేవతలకు ఘనంగా మొక్కుబడులు చెల్లించుకున్నారు.

ఘనంగా ముత్యాలమ్మ తీర్థం

మెర్నిపాడులో ముత్యాలమ్మ జాతర, తీర్థమహోత్సవాలు గ్రామ సర్పంచ్ గారపాటి సౌజన్య, అశోక్ కుమార్ దంపతులు, గారపాటి మురళి, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముత్యాలమ్మ అమ్మవారిని సోమవారం రాత్రి వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం రూరల్ కన్వీనర్, బాలాజీ బిల్డర్స్ అండ్ కన్‌స్ట్రక్షన్స్ చైర్మన్ ఉప్పులూరి వీరవెంకట సత్యనారాయణ దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆయనకు గారపాటి మురళి, అశోక్‌కుమార్ స్వాగతం పలికారు.

ఘనంగా శివల ప్రభల తీర్థం

కె.గంగవరం: శివల గ్రామంలో కొలువుదీరిన పేరంటాలు పాపమ్మ అమ్మవారి ప్రభల తీర్థం సోమవారం ఘనంగా నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రభలతో అమ్మవారి ఆలయం వద్ద సందడి వాతావరణం చోటు చేసుకుంది. సుమారు 300 ఏళ్లుగా పూజలందుకుంటున్న పాపమ్మ అమ్మవారికి పూజలు చేసేందుకు దంగేరు గ్రామానికి చెందిన ప్రభ ఆనవాయితీగా ఆలయం వద్దకు చేరుకుంది. అమ్మకి తొమ్మిది రకాల వంటకాలు నైవేద్యంగా సమర్పించారు. వోబులనేని వంశీయుల నేతృత్వంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్యవాడ గ్రామంలో కొలువైయున్న ధనలక్ష్మీ అమ్మవారి జాతర మహోత్సవాన్ని గ్రామస్తులు సోమవారం ఘనంగా నిర్వహించారు. గరగ నృత్యాలు, బుట్టబొమ్మలు, కోయడాన్స్‌లతో జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

పల్లేరమ్మకు మొక్కులు తీర్చుకున్న రైతులు

రాయవరం: పచ్చని పంట పొలాల మధ్య కొలువైన పల్లేరమ్మ అమ్మవారికి రైతులు మొక్కులు తీర్చుకున్నారు. ఏటా మకర సంక్రాంతి రోజున పల్లేరమ్మ అమ్మవారి జాతరను రైతులు నిర్వహించడం పరిపాటిగా వస్తోంది. అందులో భాగంగా అమ్మవారికి రైతులు పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. సుమారు వెయ్యిమందికి అమ్మవారి చెంతనే ఘనంగా అన్న సమారాధన నిర్వహించారు.

ఘనంగా సంక్రాంతి జాతరలు

రామచంద్రపురం: రామచంద్రపురం పట్టణంలోని తోటవారి వీధిలో ఉన్న ధనమ్మ తల్లి, కమ్మవారి సావరంలోని గొల్లాలమ్మ, వెంకటాయపాలెం, వెల్ల, ఏరుపల్లి, తాళ్లపాలెం గ్రామాల్లోని అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేసి జాతరలు నిర్వహించారు. జాతరలు చూసేందుకు, అమ్మవార్లకు మొక్కులు తీర్చుకునేందుకు పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చారు.



పాపమ్మ అమ్మవారి ఆలయం వద్దకు చేరుకుంటున్న ప్రభలు

వైభవంగా కొత్త అమ్మోరు సంబరం

రాయవరం: మండలంలోని పసలపూడిలో సోమవారం కొత్త అమ్మోరు సంబరం వైభవంగా నిర్వహించారు. మూడు దశాబ్దాల అనంతరం కొత్త అమ్మోరు సంబరాన్ని ఘనంగా నిర్వహించారు. చివరిసారిగా 1992లో అమ్మవారిని గ్రామంలోకి తీసుకొచ్చారు. గ్రామంలో నాలుగు పొలిమేర్లలో ఉన్న అమ్మవార్ల ప్రతి రూపాలను కొత్త అమ్మోరు రూపంలో కొలుస్తున్నారు. గత నెల 18న చింతాలమ్మ, వెంపర్తమ్మ, తోటలమ్మ, చింతపాటమ్మ, పోతరాజుబాబుల ప్రతిరూపాలను గరగల రూపంలో శివాలయం వద్ద ఉన్న అంగర గుడిలోకి తీసుకొచ్చారు. అప్పటి నుంచి ఐదుగురికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. వారిని తిరిగి సాగనంపే క్రమంలో జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా గరగనృత్యాలు, కాళికానృత్యం, గుంటూరు డప్పులు, కోయవేశం, తీన్‌మార్ తదితర సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి.

ఘనంగా గొల్లాలమ్మ జాతర

కపిలేశ్వరపురం: మండలంలోని మాచర గ్రామ శివారు మాచరమట్లులలో వెలసిన గొల్లాలమ్మ జాతర సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన ఆడపడుచులు అమ్మవారికి మొక్కులు సమర్పించారు. దూర ప్రాంతాల్లో స్థిరపడిన గ్రామానికి చెందిన వారు అమ్మవారి దర్శనార్థం తరలివచ్చారు. పడమర ఖండ్రికలో వెలసిన పోశమ్మతల్లి జాతర వద్ద డప్పువాయిద్యాలు, గరగ నృత్యాలతో ఘనంగా నిర్వహించారు.

వైభవంగా రాజరాజేశ్వరీదేవి తీర్థం

అంగరలో వెలసిన రాజరాజేశ్వరీ దేవి ఆలయం వద్ద ఆది, సోమవారాల్లో తీర్థం వైభవంగా నిర్వహించారు. చేనేత కార్మికులు ఆరాధ్యదైవంగా కొలిచే అమ్మవారిని విశేషంగా అలంకరించారు. సెలవుదినాలు కావడంతో విద్యార్థులు, భక్తులతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. అంగర, పడమర ఖండ్రిక, కపిలేశ్వరపురం, వెదురుమూడి గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రామచంద్రపురం రూరల్: జగన్నాయకుపాలెంలో అనిశెట్టి సత్తెయ్య కుటుంబీకుల ఆధ్వర్యంలో సోమవారం ప్రభల తీర్థం కన్నుల పండువగా నిర్వహించారు. బాణసంచా, తీన్‌మార్, మంగళ వాయిద్యాలతో ప్రభలను ఊరేగించారు.

సంక్రాంతి సంబరాలు మరిచిపోలేను



సురుచి సిబ్బందితో సినీ నటుడు రవిప్రకాష్

మండపేట: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో సంక్రాంతి సంబరాలు తనకు మర్చిపోలేని ఆనందాన్ని కలిగించాయని ప్రముఖ సినీ నటుడు రవిప్రకాష్ అన్నారు. సంక్రాంతి సంబరాలు చూసేందుకు జిల్లాకు వచ్చిన ఆయన సోమవారం తాపేశ్వరం మడతకాజా మాతృసంస్థ సురుచి ఫుడ్స్‌లో సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావాసుల అభిమానం కట్టి పడేస్తుందన్నారు. సురుచి అధినేత పోలిశెట్టి మల్లిబాబు, భారతి దంపతులు రవిప్రకాష్‌ను సత్కరించి సురుచి బాహుబలి కాజాను అందజేశారు. సురుచి సిబ్బందితో కలిసి ఆయన సెల్ఫీలు దిగారు.

అయ్యప్పస్వామికి పుష్పాభిషేకం



గొల్లపాలెంలో అయ్యప్పస్వామికి చేసిన పుష్పాభిషేకం

కాజులూరు: సంక్రాంతి పండగ పురస్కరించుకుని గొల్లపాలెం అయ్యప్పస్వామి ఆలయంలో గత మూడు రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయ అర్చకులు పూజ్యం మల్లిఖార్జునప్రసాద్ స్వామికి పంచామృతాభిషేకం, పుష్పాభిషేకం, లక్షపత్రిపూజ నిర్వహించారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ప్రారంభమైన గనిపోతురాజు ఉత్సవాలు



ఎమ్మెల్సీ తోటకు స్వాగతం పలుకుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

మండపేట: కేశవరంలో కొలువై ఉన్న గనిపోతురాజుబాబు ఉత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. వేలాదిగా భక్తులు విచ్చేసి పూజలు నిర్వహించి స్వామికి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ కమిటీ చైర్మన్ కూసు వెంకటనరసింహమూర్తి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు, ఎంపీపీ వుండమట్ల శ్రీనివాస్, ఆర్‌బీకే మండల కమిటీ అధ్యక్షులు అన్నందేవుల చంద్రరావు స్వాగతం పలికారు. ఆలయం వద్ద ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సహకారంతో భక్తుల వసతి కోసం రూ.1.5 లక్షల వ్యయంతో నూతనంగా షెడ్డు నిర్మించారు. అలాగే దేవాదాయశాఖ నిధులు రూ.4 లక్షలతో మరో షెడ్డు కట్టారు. రెండింటిని సోమవారం ఎమ్మెల్సీ తోట ప్రారంభించారు. పార్టీ నాయకులు కొప్పిరెడ్డి ప్రసాద్, తుపాకుల ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మకరజ్యోతి దర్శనం

తరలివచ్చిన భక్తులు

మండపేట: ఆంధ్రా శబరిమలై ద్వారపూడి అయ్యప్పస్వామి ఆలయంలో మకరజ్యోతి దర్శనం కన్నుల పండువగా జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి జ్యోతి దర్శనం చేసుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున గణపతి హోమం, ఇరుముడి అభిషేకాలు నిర్వహించారు. మంగళవాయిద్యాలతో భారీ ఊరేగింపుగా వ్యాపారవేత్త సత్యకుమార్‌స్వామి స్వామివారి ఆభరణాల పెట్టెను శిరస్సున పెట్టుకుని ఆలయానికి తీసుకొచ్చారు. గ్రామంలో దారిపొడవునా మహిళలు స్వామివారి ఆభరణాల పెట్టెకు మంగళహారతులు ఇస్తూ స్వాగతం పలికారు. సాయంత్రం మకరజ్యోతి దర్శనం అనంతరం గురుస్వామి కనకరాజు స్వామి, సత్యకుమార్‌స్వాములు గురుపీఠం నుంచి భక్తులకు ఆశీర్వచనం చేశారు. విద్యుత్ దీపాలంకరణ, బాణాసంచా కాల్పులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



భక్తుల్ని దీవిస్తున్న గురుస్వాములు

అలుపెరగని బాటసారిలా..

- కాలినడకన శబరిమల చేరిన ఆదిరెడ్డి గురుస్వామి
- 50 రోజుల పయనంతో మాలధారణ పూర్తి

రాయవరం: ఒకటి కాదు.. రెండు కాదు.. 1370 కిలోమీటర్లు కాలి నడకన పయనించి శబరిమల చేరుకున్నాడో అయ్యప్ప భక్తుడు. రాయవరం మండలం సోమేశ్వరం గ్రామానికి చెందిన గురుస్వామి కర్రి ఆదినారాయణరెడ్డి కాలి నడకన 50 రోజుల పాటు పయనించి శబరిమల చేరుకుని స్వామిని దర్శించుకున్నాడు. గురుస్వామి ఆదిరెడ్డి మాలధారణ చేసి ఈ నెల 26న ఇరుముడి శిరస్సున ధరించి శబరిమలకు కాలినడకన బయలు దేరారు. 1,287 కిలోమీటర్ల దూరం నడిచి ఈ నెల 10న కేరళలోని ఎరుమేలి చేరుకుని, అక్కడ నుంచి 76 కిలోమీటర్లు(పెద్దపాదం) నడిచి పంబ చేరుకున్నారు. మరో ఏడు కిలోమీటర్లు ప్రయాణించి సన్నిధానం చేరుకుని, ఈ నెల 14న జ్యోతి దర్శనంతో అయ్యప్ప యాత్రను పరిపూర్ణం చేసుకున్నట్లు ఆదిరెడ్డి గురుస్వామి తెలిపారు. 35వ సారి మాలధారణ చేసి కాలి నడకన శబరిమల యాత్ర పూర్తి చేసినట్లు ఆదిరెడ్డి గురుస్వామి విలేకరులకు తెలిపారు.



శబరిమలకు బయలుదేరినపుడు గురుస్వామి ఆదిరెడ్డికి వీడ్కోలు పలుకుతున్న కుటుంబ సభ్యులు

అర్తమూరులో భార్యకు తులాభారం

మండపేట: సాధారణంగా చిన్నపిల్లలకు తులాభారం ఇచ్చి మొక్కుబడులు చెల్లించుకోవడం చూస్తుంటాం. అయితే మండపేట మండలం అర్తమూరుకు చెందిన ఓ చిరువ్యాపారి భార్యకు తులాభారం ఇచ్చి తన ప్రేమను చాటుకున్నాడు. గ్రామానికి చెందిన వ్యాపారి సత్తి రామారెడ్డి, మహాలక్ష్మిలకు 2003లో వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. గ్రామంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి ఆమె బరువుతో సమానంగా 75 కేజీల పటిక బెల్లం, అలాగే రూ.75,000 విలువైన ఐదు రూపాయల నాణేలను స్వామికి తులాభారంగా అందజేశారు. అనంతరం 500 మందికి ఘనంగా అన్నసమారాధన నిర్వహించారు. వైపీఆర్‌కే మోహన్, కదంబ సతీష్, కోట వెంకట నాగు, ఆలయ కమిటీ సభ్యులు చిర్ల వెంకటరెడ్డి, తాడి రామారెడ్డి, వృద్ధగిరి ఆంజనేయులు, వెలగల శివారెడ్డి పాల్గొన్నారు.

భార్య మహాలక్ష్మికి తులాభారం ఇస్తున్న రామారెడ్డి →



పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

రాయవరం, పసలపూడి జెడ్పీ, పామర్రు ఉన్నత పాఠశాలలు అ'పూర్వ' సమ్మేళనంతో మురిసిపోయాయి. దశాబ్దాల క్రితం చదువులమ్మ చెట్టు నుంచి ఎగిరి పోయిన స్నేహితులనే పక్షులు సుదీర్ఘ విరామం తర్వాత తిరిగి అదే చెట్టు నీడన సేద తీరి గత స్మృతులను నెమరవేసుకున్నారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా తిరిగి కలుసుకుని ఆనాటి చదువులు, మనసులో ముద్ర వేసుకున్న సంఘటనలు నెమరు వేసుకుని మధురానుభూతులను మూటగట్టుకున్నారు. ఈ సుమధుర ఘట్టానికి రాయవరం శ్రీరామయ్య జెడ్పీ ఉన్నత పాఠశాల, పసలపూడి జెడ్పీ ఉన్నత పాఠశాల, పామర్రు ఉన్నత పాఠశాలలు వేదికగా నిలిచాయి.



పామర్రులో 1996-97 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ కలయిక



పసలపూడి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1989-90 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ కలయిక

నాలుగు దశాబ్దాల అనంతరం

రాయవరం: రాయవరం శ్రీరామయ్య జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1982–83 బ్యాచ్ విద్యార్థులు అదే పాఠశాలలో నాలుగు దశాబ్దాల అనంతరం కలుసుకున్నారు. అప్పటి బ్యాచ్‌కు చెందిన విద్యార్థుల్లో 120 మంది హాజరయ్యారు. బెంగుళూరు, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన స్నేహితులు కలుసుకునే సందర్భంలో ఒకరినొకరు గుర్తుపట్టుకుంటూ ఉద్వేగానికి లోనయ్యారు. వీరి కలయికకు కృషి చేసిన చింతా శివానందరెడ్డి, పెరంబుదూర్ సూరిబాబు, మల్లిడి సత్యనారాయణరెడ్డిలను మిగిలిన స్నేహితులు అభినందించారు.

32 సంవత్సరాల అనంతరం

పసలపూడి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1989–90లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు అదే పాఠశాల ఆవరణలో కలుసుకున్నారు. 90 మంది విద్యార్థులకు గాను 70 మంది విద్యార్థులు కుటుంబ సభ్యులతో కలుసుకున్నారు. 32 సంవత్సరాల అనంతరం కలుసుకున్న స్నేహితులు ఆనాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. నాడు విద్యాబుద్ధులు నేర్పిన ఎనిమిది మంది ఉపాధ్యాయుల్ని పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించుకున్నారు. మిత్రుల కలయికకు కారకులైన పులగం శ్రీనివాసరెడ్డి(పీఎస్ఆర్), దొంతంశెట్టి శశిధర్, కర్రి పాపారెడ్డి, తాడి అనిల్‌రెడ్డి, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, చింతా కృష్ణారెడ్డిలను ఘనంగా అభినందించారు.

18 ఏళ్ల తర్వాత

పసలపూడి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2005–06 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో కలుసుకున్నారు. పూర్వ విద్యార్థులంతా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆటపాటలతో అలరించారు. చివరగా పూర్వ విద్యార్థులు తమ ఉపాధ్యాయులతో కలిసి గ్రూపు ఫొటో తీయించుకున్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా...

కె.గంగవరం: పామర్రు ఉన్నత పాఠశాలలో 1996–97 సంవత్సరానికి చెందిన పదో తరగతి విద్యార్థులందరూ ఆదివారం ఒకే చోట కలిసి సంతోషంగా గడిపారు. ఉదయం నుంచి పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఫొటోలు తీయించుకున్నారు. అనంతరం తమకు పాఠాలు బోధించిన గురువులను పూలదండలు, శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. మధ్యాహ్నం మిత్రులతో కలిసి భోజనాలు చేసి రోజంతా ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు.



పసలపూడిలో 2005-06 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ కలయిక



రాయవరంలో 1982-83 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ కలయిక

మెడికల్ సీటు సాధించిన విద్యార్థినికి సత్కారం

రాయవరం: ఫ్రీ మెడికల్ సీటు సాధించిన విద్యార్థిని మిర్తిపాటి స్వరూపారాణిని సోమవారం గ్రామంలో సత్కరించారు. స్వరూపారాణి నీట్ ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 2,357వ ర్యాంకు సాధించి విశాఖపట్నంలోని ఆంధ్రా మెడికల్ కళాశాలలో ఉచిత సీటు సాధించడంతో గ్రామస్తులు ఆమెను అభినందించారు. సర్పంచ్ చింతపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ వుండవిల్లి సుబ్బారాయుడు, ఉప సర్పంచ్ మిర్తిపాటి సత్యనారాయణ, జనసేన పార్టీ మండపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగుళ్ల లీలాకృష్ణ కెల్లా అప్పారావు ఆమెను అభినందించిన వారిలో ఉన్నారు.

అలుపెరగని బాటసారి 'ఆదిరెడ్డి గురుస్వామి'కి
స్వాగత సుమాంజలి



నియమ నిష్ఠలే ఉచ్ఛ్వాస, నిశ్వాసలుగా భావిస్తూ.. 1983లో మణికంఠుడిగా మాలధారణ ప్రారంభించి.. 35వ సారి మాలధారణతో దివి. 26-11-2022న కాలినడకన బయలు దేరి 50 రోజులు అలుపెరగని బాటసారిగా పయనించి..యాత్రను పరిపూర్ణంగా ముగించుకుని నేడు స్వగ్రామమైన రాయవరం మండలం సోమేశ్వరం వస్తున్న
కర్రి ఆదినారాయణరెడ్డి (ఆదిరెడ్డి గురుస్వామి)కి
ఇవే మా స్వాగత సుమాంజలిలు... భార్య: నాగలక్ష్మి
కుమారుడు-కోడలు: హరిహరనారాయణరెడ్డి USA - కాంతిరేఖ USA
సతీష్‌రెడ్డి - స్వజనకుమారి
మనవలు: వర్షిత, ఆద్య, బాబు, పాప

శ్రీ విజయలక్ష్మీస్ వెహికల్ ఫైనాన్స్, మే.పా: పడాల రామకృష్ణారెడ్డి, 9014144299, నల్లమిల్లి సత్తిరెడ్డి(అబ్బు), 9491579999, ESSAR పెట్రోల్ బంకు ఎదురుగా సోమేశ్వరం, రాయవరం మండలం.

నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, నల్లమిల్లి కాశీవిశ్వేశ్వరరెడ్డి(దొరబాబు), 9849614888, నల్లమిల్లి వెంకటసూర్యనారాయణరెడ్డి(చంటిబాబు), సోమేశ్వరం, రాయవరం మండలం.

గరగ సోమన్న, సోమేశ్వరం, రాయవరం మండలం. 9849166636

శ్రీ బాలాత్రిపుర సుందరి సమేత సోమేశ్వరస్వామి శివస్వాములు, సోమేశ్వరం, రాయవరం మండలం.

కనకదుర్గ ఇండస్ట్రీస్, ప్రొ: బైరిశెట్టి సత్యనారాయణ, సోమేశ్వరం, రాయవరం మండలం.

శ్రీ వెంకటేశ్వర బ్రిక్స్, ప్రొ: పత్తి సూర్యచంద్రారెడ్డి, 98664 92299, సోమేశ్వరం, రాయవరం మండలం.

జిరజాపు సాయిబాబా, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, సోమేశ్వరం, రాయవరం మండలం. 9492465229

జాడా శ్రీనివాస్ (లేఖర్ శ్రీను), 99892 96999, సోమేశ్వరం, రాయవరం మండలం.

కొవ్వూరి త్రినాధరెడ్డి, కొవ్వూరి వీర్రాఘవరెడ్డి, కొవ్వూరి రామలింగారెడ్డి, శ్రీదేవి మెడికల్స్, కుతుకులూరు, అనపర్తి మండలం. 8341145555

కాళ్ల అప్పారావుస్వామి, ఎమ్.పి.టి.సి, సోమేశ్వరం, రాయవరం మండలం. 9866870577

మొకర ప్రభాకరరావు (గ్యాస్ ప్రభాకర్), సోమేశ్వరం, రాయవరం మండలం.

కురిపూడి సత్యశేఖర్, సోమేశ్వరం, రాయవరం మండలం.